"తెల్లవారింది" అని ప్రవాసేలో మగవాళ్ళిద్దఱూ నా ఊహా ప్రపంచంలోంచి మాయమైపోయినారు కాని ఆ స్త్రీ వ్యక్తి మాత్రం స్థిరపడిపోయి ఆలా ఇంకా ఆ వుత్తిరిక్షా లాక్కుపోతూనే వుంది. పట్టపగలు రంగం వీధులంట కూడా ఆమెను పోల్చినవారు లేకపోయినారు. కొందఱు Post-war mad అని తప్పుకున్నారు ఆ వుత్తిరిక్షా ఆలా లాక్కుంటూ రావడం చూచి. కొందఱు Post-war mermaid అని విస్తుపోయారు ఆమె ఆకలి వెలుగుకళ్లు, చీకటి వెఱ్ఱివాళ్లు చూచి.

ఒక్క తెల్లదొర మాత్రం తన మేడమీదనుంచి కనిపెట్టి "మాసరమ్మా! మాసరమ్మా!" అని కేకేశాడు. స్త్రీవ్యక్తి వెంటనే రిక్షాను సముద్రంలోకి విసిరినట్టు విసిరేస్తూ తమరు బ్రతికివున్నారా దొరగారూ? అంది వీధిలోంచి తలపైకెత్తి. ఆమె Ante-war periodలో ఆదొరగారి కొలువులో Servant maidట.

.... .... .... .... ....

## మేనరికపు విభ్రాంతి

రాజనందుడికి మేనమామ కూతురు వాకామెవుంది. రా జా నం దు డం టే ఎవరో తరువాత చెప్తాను. ముందు రాజానందుడు అనే పేరు మాత్రం జ్ఞాపకంవుంచుకొంటే చాలు పాఠకులు—అలాంటి వాళ్లు కొంతమంది వుంటారు ఈ ప్రపంచంలో—వాళ్ళనామ ధేయాల్ని బట్టి మనస్థగితపురాయళ్లు అయిపోయేవాళ్లు.

ఆ మేనమామకూతురోనాడు అతణ్ణి ప్రశ్న మీద ప్రశ్న వేసింది. "నా చీరెల్లావుంది బావా!" అని. రాజానందుడు "బావుంది" అన్నాడు. "నా రూపురేఖలో?" రాజానందుడు "నాకేంలోపం కనిపించడం లేదు" అన్నాడు. "నా కంఠ స్వరమో?" అని అడిగింది. "కిన్నెర మీద కిన్నెరనెక్కించి పాడించి నట్టుగావుంది" అన్నాడు. "నా ఫోటోవో?" అంది ఓ ఫోటో రాజానందుడి చేతికందిస్తూ. రాజానందుడు ఫోటో చూడకుండగానే "నల్లగావుంది" అన్నాడు. "లేదులే! నల్లగా లేదులే. పప్పులో కాలేశావు! వేశావు!—" అని గంతులేసింది. పదహారేళ్ళ ఆపిల్లా ఎనిమిదేళ్ళ బాలికలా. ఆ పాళంగా రాజా నందుడు "ఉడుకుడుకుపప్పా? పాకుడుకట్టినపప్పా?" అంటూ ఒక కాలు తెగ్గాలినట్టు, ఒకకాలు జారిపోయినట్టు ఏకకాలమందే అభినయించిన వాడై, పెద్దడ్యాన్సు ప్రదర్శించాడు.

ఆ డ్యాన్సుతో చేతిలోవున్న ఫోటో క్రిందపడి అద్దంపగిలి పెంకులు చెల్లాచెదరయి పోయాయి, ఆ పడుచు డ్రాయింగు రూమ్ నిండా. కాని ఫోటో ఫోటో బొరుసుగాకాకుండా బొమ్మగా రాజానందుని కళ్ళముందు వెల్లడి అవుతూ త్రివర్ణ చిత్రంగా వెలిసింది. "మూడు రంగుల్దా?" "ఊఁ పైన్రికలర్డుదే! పైకెత్తేదేమిటిలే దాన్నిప్పుడు. తరువాత నే నెత్తుకుంటాను. నీ చేతిలో అద్దప్పెంకులు గ్రుచ్చుకున్నా నానా రంగులూ అవుతుంది"

"నా నెత్తురంటే నీ కంతచులకనా? నా నెత్తురు ఆ బొమ్మకంటుకుంటే అది బ్లెడీపిక్చర్ అయి పోతుందనే నీ భయం? నా బ్లెడ్! బ్లెడ్! ఈ బొమ్మకు తగిల్తే ఈ బొమ్మకే

కాకుండా ఈ బొమ్మయొక్క అసలుకూడా ఫోర్ డైమెన్షన్ను చూపిస్తుంది."

"దీని అసలు నెగిటివ్"

"నెగిటివ్‌కు ఆధారభూతమైంది. ఆదిది. ఇది! ఈబుగ్గ! ఇదికాదు ఈ బుగ్గ!" అంటూ ఆ మేనమామకూతురు యొక్క రెండు బుగ్గలూ....

కొఱకలేదు! నులమలేదు. తుదకుముద్దైనా పెట్టుకోలేదు. ఆమె ఆలాచెంగున తప్పుకొంది. మిక్కిలి నేర్పుగా తప్పుకుంది. ఎక్కడి గాజుపెంకు లక్కడేవున్నాయి. ఎక్కడి బొమ్మ అక్కడే వుంది. ఎక్కడి రాజానందుడక్కడే వున్నాడు. ఆమె మాత్రం "అమ్మోయి" ఒసేవ్! ఓ అమ్మా, బావకు ఎన్నడూకాని మహా పరాభవమైందేవ్! ఈ వేళ ఎన్నడూ కాని మహా పరాభమైందేవ్!" అంటూ నట్టింటిలోగ్గొంతి కేకేసింది పెంకులెగిరేటట్టు.

పిల్లయొక్క తల్లి రాజానందుడికి మేనమామ భార్య. మేనత్తకాదు. అంచేత ఆమె ఏమీ కలగజేసికోక మగనితో "చూడండీ! మీ మేనల్లుడి కేమిటో పరాభవమైందట" అంది. రాజానందుడి మేనమామ వెంటనే ఆమెకెదురు తిరిగినట్టు "పరాభవం మనకా వాడికా?" అని సవాలేశాడు. మఱిమాటకు మాట తనతల్లి అందుకోకుండానే కూతురు "బావకేనండీ! బాబయ్యగారూ! ఇలారండీ! ఇలావచ్చి ఈ గదిలో చూడండి! స్తంభంలా ఏలా నిలుచుండి పోయాడో!" అని రాజానందుణ్ణి, మనస్తబ్ధ, వాక్‌స్తబ్ధ, కర్మస్తబ్ధ విగ్రహునిగా తండ్రికొప్పజెప్పింది. తండ్రి రాజానందుణ్ణి పలకరించకుండానే నేలమీదనువున్న ఫోటో చూస్తూ పైకెత్తి "ఇలాంటి ఫోటో ఎప్పుడు తీయించు

కున్నావే? అని అడిగాడు. కూతురు "తీయించుకొన్నాను లేండి! తీయించుకున్నాను లెండి" అని నసికింది. రాజానందుడు "మామయ్యా! నీకుతెలియకుండా ఈ ఫోటో ఎందుకు తీయించు కున్నావు అని నే నడిగితే—కోపంవచ్చి - నీ కూతురు వేలవేసి ఆ ఫోటోకొట్టి—నన్ను పరాభవించానని మీ అందరితోనూ కోప్తూ వుంది" అన్నాడు, ఆడపిల్ల వెంటనే "మగాళ్లెంతకైనా సమర్థులు! అంతలో అల్లేస్తారు" అంది.

రాజానందుడు "నేనన్నది కల్లా?"

పిల్ల "కాదు! కల!"

పిల్ల తండ్రి వాళ్ళయిద్దరి సంభాషణావింటూ నిర్విణ్ణుడై పోతున్నాడు.—పిల్లతల్లివుండే ఆ మహాయిల్లాలు, గోడచాటు నున్నదల్లా, ఓ చీపురుకట్ట పుచ్చుకుని గదిలోకి ప్రవేశిస్తూ— "మీరు ముగ్గురూకూడా ముందు సావిట్లోకి వెళ్ళి నిలబడండి. ఇప్పుడు గాజుపెంకులు ఎవరికి గ్రుచ్చుకున్నా ప్రమాదమే. తుడిచి పారపోసేస్తాను." అంది. తక్షణం ఆమె ఆజ్ఞవినక పోతే ఆ ముగ్గురి పనీ ఏమైవుండేదో—

ముగ్గురూ చావడిలోకి తప్పుకున్నారు. ఆమె రుసరుస లాడుతూ కొన్ని పెంకులు చిట్టివి చిల్లరివి చీపురులోవే దూరి పోయి తొంగి మెఱసి పోయేలా, గది అంతా శుభ్రంగాతుడిచి అవలకు చీపురు మీదనే తీసికొని వెళ్ళ వీధిలో దూరంగా పార బోసి ఇంట్లోకి వచ్చి వేసింది.

అంత పనీ చేసి తల్లి తిరిగి ఇంట్లో ప్రవేశించేసరికి రాజానందుడి మేనమామ "ఈ ఫోటోలు ఇవీ ఈలా తీయించు కోవడం వట్టి భేషజం బిడ్డా. అసలు ఈ వయస్సే నిలబడదు!"

అన్నాడు పారంవతుగా కూతురితో. రాజానందుడు "కాబట్టే ఫోటోలు."

మేనమామ "ఫోటోకి రంగులు?" రాజానందుడి మేన మామ యొక్క భార్య "మఱిగులాబి రంగు చెక్కిళ్లున్న వాళ్ళ ఫోటోలు ఎలాపడతాయి ఆలాగాక" అంది. పునః చూస్తూ. "ఓసి! ఇది నీ చిన్నప్పటి ఫోటోటే? నా తెలివిగాల" అన్నాడు పండువెం(డుకలగేస్తుడు. మగనిచేతిలోని ఛాయా చిత్రం ఆ వెంటనే భార్యకూడా చూస్తూ "నా బుగ్గలకీ రంగులుండడం నే నెప్పుడూ ఈ నఱకెఱుగనుసుమండీ! ఏది ఫోటో?" అని ఆ ఫోటో అరచేతిలోకి తీసికొంటూ మఱీమఱీ చూసుకొంటూ విస్తుపోయింది.

రాజానందుడు "మీకు లేకపోయినా మీ అమ్మాయి కున్నాయి కాదండీ!"

తల్లి "మా అమ్మాయి వట్టి వెఱ్ఱి పిల్ల!—రేపట్నుంచి నా ఫోటోకే కాకుండానా మొహానిక్కూడా రంగులు పులుముతావా ఏమిటి?" అని తాను కొత్తగగట్టించుకున్న పళ్ళ నిల్వు నల్పంగా నవ్వుతూ కూతుర్ని ప్రశ్నించింది. రాజానందుడు "మీఅమ్మాయి గడుసుదే! నేనేవెఱ్ఱివాణ్ణి. ఆఫోటో మీదో మీ అమ్మాయిదో గుర్తించ లేక పోయాను." అని అవనతముఖు డయ్యాడు.

మేనమఱదలు "బావా! ఇప్పటికైనా నీ విభ్రాంతి వదలి పోయిందా?" అన్నట్టు రివ్వున ఆ గదిలో మఱి వుండకుండా మాయమైంది.

ఇంతకూ గులాబి రంగు ఎవరి సొత్తూ? తల్లిసొత్తు. ఎవరికొస్తుంది? కూతురి కొస్తుంది!

.... .... .... .... ....